క్లుప్తంగా...

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులు షురూ



చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్: చిలుకానగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.59.22 లక్షల అంచనా వ్యయంతో జలమండలి నిధుల ద్వారా చిలుకానగర్ బొడ్రాయి వద్ద, పోచమ్మ దేవాలయం, సాయిరాం నగర్ కాలనీ, సీవరేజ్ లైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, బింగి శ్రీనివాస్, అశోక్‌చారి, రవీందర్‌గౌడ్, అలిబిలి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



సురేష్‌సింగ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ బీ బ్లాక్ ఉపాధ్యక్షుడిగా మల్కాజిగిరికి చెందిన సురేష్‌సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జారీ చేసిన నియామక పత్రాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సోమవారం సురేష్‌సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరిలోని కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పదవి ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



మేడ్చల్ జిల్లా కోర్టులో నిరసన తెలుపుతున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

కుషాయిగూడ: సహచర న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ సోమవారం కుషాయిగూడలోని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌కు చెందిన న్యాయవాది కరికొండ భిక్షపతిపై అధికారుల ఒత్తిడితో అక్రమ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమన్నారు. పోలీసుల తీరుపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: హనుమాన్‌నగర్, గోకుల్‌నగర్, ప్రశాంత్‌నగర్‌లో రూ.1.75 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు సంఘీభావం



ఆశా వర్కర్లకు మద్దతు పలుకుతున్న టీం సాయి

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లకు బీజేవైఎం జాతీయ కోశాధికారి టీం సాయి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాగరాజు, సదానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో విజయం సాధించాలి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

మల్కాజిగిరి: రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరిలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మల్కాజిగిరి బృందావన్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఎవరూ తోపులు కాదని, పనిచేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. ఐదు సంవత్సరాలుగా మల్కాజిగిరి అతలాకుతలం, అయోమయానికి గురైందన్నారు. రాజకీయ అనుభవం ఉన్నా బెదిరింపులు, పోలీసు కేసులే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యే నిధులు రూ.6 కోట్లు వృథా అయ్యాయన్నారు. పార్టీ, ప్రజలు గౌరవించినా అందరినీ బాధ పెట్టాడన్నారు. ఆయనకు ఎవరూ అన్యాయం చేయలేదని భస్మాసురుడిలా తనకు తానే చేసుకున్నాడన్నారు. మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డిని సైతం బాధలకు గురిచేశాడన్నారు. నియోజకవర్గంలో తొమ్మిది మంది కార్పొరేటర్లు ఉంటే ముగ్గురు బీజేపీ వారే ఉన్నారంటే ఆయన కెపాసిటీ అర్థమవుతుందని, ఈసారి డిపాజిట్ కూడా దక్కదన్నారు.

కాంగ్రెస్ పార్టీనే వదులుకుంది: నందికంటి శ్రీధర్

పార్టీకి 30 సంవత్సరాలు నిబద్ధత గల నాయకుడిగా పనిచేస్తానని నందికంటి శ్రీధర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో వేరే వారికి టికెట్లు కేటాయించినా పనిచేశామన్నారు. ఈసారి ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు విరుద్ధంగా మైనంపల్లి, ఆయన కుమారుడు రోహిత్‌కు టికెట్లు కేటాయిస్తామంటే వ్యతిరేకించానన్నారు. గతంలో మాపై కేసులు నమోదు చేసిన వ్యక్తికి మద్దతు ఎలా ఇస్తామని, అందుకే బీఆర్ఎస్‌లో చేరామన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని వస్తామన్నారు.

ఎవ్వరినీ వదిలేదిలేదు: రాజశేఖర్‌రెడ్డి

2019 పార్లమెంట్ ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోయానని ఆనాడు పోటీలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రశ్నించే గొంతును గెలిపించమంటే ప్రజలు గెలిపించారన్నారు. గెలిచిన తర్వాత నియోజవర్గ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే దగా, మోసం ఉన్నాయన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కార్పొరేటర్ల ఫండ్(జీహెచ్ఎంసీ)తో అభివృద్ధి తప్ప ఎమ్మెల్యేతో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. 278 సర్వే నంబరులో ప్రజలకు సమస్య ఉందని, మల్లికార్జుననగర్ ప్రాంతంలో యూఎల్‌సీ సమస్య ఉందని, మౌలాలిలో వక్ఫ్ బోర్డు సమస్య ఉందని ఈ సమస్యలపై ఎమ్మెల్యే ఏనాడూ ముఖ్యమంత్రిని కలవలేదన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఇక ముందు మల్కాజిగిరిలో ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే ఎవరినీ వదిలిపెట్టనన్నారు. కార్పొరేటర్లు విజయశాంతిరెడ్డి, మీనారెడ్డి, సునీతాయాదవ్, మురుగేష్, జెఏసీ వెంకన్న, బద్దం పరశురామిరెడ్డి ఖలీల్, జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

రామంతాపూర్: ప్రధాన రహదారిలోని కట్టమైసమ్మ ఆలయంలో సోమవారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు కార్యకర్తలు, నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ఇందిరానగర్, ప్రగతినగర్‌లో విస్తృతంగా పర్యటించి బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు పాలకూర శ్రీకాంత్‌గౌడ్, ముస్తాక్, సంపత్, పవన్, చాంద్‌పాషా తదతరులు పాల్గొన్నారు.

ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా

బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



కాప్రా డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: రానున్న ఎన్నికల్లో మరోసారి ఉప్పల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు ఆ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీఎల్ఆర్ ఆత్మీయ సమ్మేళనాలతో రోజుకో డివిజన్‌లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి కాప్రా డివిజన్ ఆత్మీయ సమ్మేళనం స్థానిక మల్లారెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ అధికారం చేపట్టబోతోందన్నారు. తనపై నమ్మకంతో ఈసారి ఉప్పల్ టికెట్ తనకు కేటాయించిన అధినేత కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో సాధించిన ప్రగతి కేసీఆర్ పరిపాలన దక్షితకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చొబెట్టాలన్నారు. అంతకుముందు భారీ ర్యాలీగా సమ్మేళన సభకు చేరుకున్న బండారి లక్ష్మారెడ్డిని.. కార్యకర్తలు భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, బీఆర్ఎస్ నేతలు కొత్త రామారావు, ఎం.కె.బద్రోద్దీన్, గొల్లూరి అంజయ్య, తాడూరి శ్రీనివాస్, రవీందర్‌రావు, భైరి నవీన్‌గౌడ్, సూడుగు మహేందర్‌రెడ్డి, భైరి భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



బోడుప్పల్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌ల్లో రూ.14.35 కోట్ల వ్యయంతో 88 అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు నెలల్లో సుమారు రూ.40 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పించేందుకు శంకుస్థాపనలు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రజలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్‌తో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బోడుప్పల్ నగర పాలక సంస్థను ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, బింగి జంగయ్యయాదవ్, పులకండ్ల హేమలతాజంగారెడ్డి, కొత్త దుర్గమ్మ, కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, దానగల్ల అనిత యాదగిరి, చీరాల నర్సింహ, గుర్రాల రమా వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దు



ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కిషోర్

అల్వాల్: ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అల్వాల్ సీఐ ఆనంద్ కిషోర్ అన్నారు. ఆదివారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పించేందుకు అల్వాల్ పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వారిని, ఇతకు ముందు కేసుల్లో ఉన్నవారిని బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

వార్డు కార్యాలయం పనుల్లో వేగం పెంచాలి



నాచారం వార్డు కార్యాలయం పనులపై ఆరా తీస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం వార్డు కార్యాలయం పనుల్లో వేగం పెంచాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. రూ.78 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వార్డు కార్యాలయం నిర్మాణ పనులను సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల లోపు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు దగ్గరుండి పనులను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, బీఆర్ఎస్ సీనియర్ నేత నెమలికొండ భూపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరపాక అంజి, రామకృష్ణ, కట్ట బుచ్చన్నగౌడ్, విఠల్ యాదవ్, రాజేష్‌గౌడ్, హరిప్రసాద్, అశోక్, దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, సుధాకర్, మురళి, గణేష్, నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి మహిళలకు ఫోన్ చేస్తున్నారు

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: అర్ధరాత్రి మహిళలకు ఫోన్ చేస్తున్నారని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం మైనంపల్లి హన్మంతరావు అల్వాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సీఐగా ఆనంద్ కిషోర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇదే తంతు నడుస్తోందని అన్నారు. అర్ధరాత్రి పూట మహిళలకు కాల్ చేసి పోలీస్ స్టేషన్‌కు రమ్మంటున్నారని, లేదంటే జీపు పంపిస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, ఈ నియంతృత్వ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామంటూ మైనంపల్లి హెచ్చరించారు.

కిరణ్‌కుమార్‌కు డాక్టరేట్



కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్) చీఫ్ మేనేజర్ వి.కిరణ్‌కుమార్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ చింత సాయిలు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి శ్రీనునాయక్ ఆయనకు పీహెచ్‌డీని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఓయూ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఈటకుల నాగభూషన్ మార్గదర్శకంలో పాలీప్రొఫైలిన్ కో పాలిమర్ మెకానికల్ అండ్ థర్మల్ లక్షణాలపై ఎండబ్ల్యూసీఎన్‌టీ, ఎంఏజీపీపీ ఉమ్మడి ప్రభావం అనే అంశంపై చేసిన పరిశోధనలకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు.

స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా రాజేంద్రకుమార్



సమావేశంలో స్త్రీశక్తి ఫౌడేషన్ ప్రతినిధులు

అల్వాల్: ఆకుల జయశ్రీ అమ్మ(దుర్గమ్మ) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నామని స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన సీహెచ్.రాజేంద్ర కుమార్ అన్నారు. సోమవారం స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా సినీ, టీవీ ఆర్టిస్ట్ రాజేంద్రకుమార్ నియమితులయ్యారు. కార్యక్రమానికి దుర్గమ్మ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ట్రెజరీగా రఘుప్రియను తన పర్సనల్ పీఏగా నియమిస్తున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వంపుగూడ వాసుల ధర్నా



కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట వంపుగూడ వాసులధర్నా

కాప్రా: కాలనీలో ఏళ్ల తరబడిగా పరిష్కారానికి నోచుకోని సమస్యలపై వంపుగూడ వాసులు ధర్నాకు దిగారు. ఎవరికి ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా ప్రజాప్రతినిధులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. కనీసం అధికారులు కూడా తమ ఇబ్బందులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ఎన్నోసార్లు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, అయినా వారు స్పందించకపోవడంతో మంత్రి కేటీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డబుల్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు



- మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్
- వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో

రామంతాపూర్: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు, అక్రమాలు జరిగాయని వెంటనే న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సోమవారం రామంతాపూర్‌లోని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్యకర్తలు, నేతలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు కాకుండా బీఆర్ఎస్ కార్యకర్తలు, ఇంతకు ముందే ఇళ్లు ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తున్నారని అన్నారు. చదువుకోలేని పేదలు ఇండ్ల కోసం పాత ఫోన్ నంబర్‌పై దరఖాస్తు చేసుకున్నారని, లాటరీలో ఇల్లు కేటాయించిన వారికి ఫోన్ కలవకపోతే పక్కనే పెట్టేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇళ్ల కేటాయింపుపై న్యాయ విచారణ జరపాలని, లేదంటే తామే పేదల తరఫున ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్‌రావు, డాక్టర్ శిల్పారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి బాలచందర్, వెంకట్రావ్, నరసింహ, మంగా, సోమశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం



యూజీడీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.80 లక్షలతో చేపట్టిన యూజీడీ పనులను కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్, లక్ష్మి, రామక్రిష్ణ, శ్రీనివాస్, అశ్వినికుమార్, అరుణ, మురళిగౌడ్, నందుయాదవ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా



గ్రీన్‌హిల్స్ కాలనీలో బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: గ్రేటర్ హైదరాబాద్‌లోనే మల్లాపూర్ డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీలో కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుగౌడ్, పీఆర్, మాజీ వార్డు కమిటీ సభ్యులు పీఆర్ ప్రవీణ్, రఘు, రాజుయాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

మేడిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ఓఆర్ఆర్ ఫేస్–2 ప్రాజెక్టులో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం మేడిపల్లి రైతుబజార్ వద్ద సుమారుగా రూ.2.86 కోట్లతో నిర్మించిన 2 ఎంఎల్ కెపాసిటి కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్, పీర్జాదిగూడగుట్టపై రూ.6.16 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 5 ఎంఎల్ కెపాసిటి కలిగిన నీటి రిజర్వాయర్లను మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మా, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి రైతుబజార్ వద్ద ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

పేదలకు కంటి ఆపరేషన్లు



కంటి ఆపరేషన్లు చేయించుకున్న వృద్ధులు

కుషాయిగూడ: కంటి ఆపరేషన్లు అవసరమైన పేదలకు మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు చేయించారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, చక్రిపురం, శ్రీచక్రివిద్యానికేతన్ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఉప్పల్ కాంగ్రెస్ సీనిరయర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు పలువురు వృద్ధులకు కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. సోమవారం వారికి కంటి ఆపరేషన్లు చేయించి మందులు, పండ్లు అందజేసి ఇళ్లకు పంపించారు.

వెంకటాపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అల్వాల్: వెంకటాపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ సబిత కిషోర్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో రూ.25 లక్షలు, సుభాష్‌నగర్‌లో రూ.32 లక్షలతో నిర్మిచనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటాపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబిత కిషోర్

కార్యకర్తలకు అండగా ఉంటా



మౌలాలి: కార్యకర్తలందరికీ ప్రతినిత్యం అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. డివిజన్‌లోని షాదుల్లానగర్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని తెలిపారు. సురేష్, రఘు, చంద్రశేఖర్, హనుమంతు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



విజయపురి కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రజిత

ఉప్పల్: విజయపురి కాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి బస్తీల్లో సోమవారం పర్యటించారు. కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌తోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో పనిచేసే పార్టీకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో దేవిరెడ్డి, రామకృష్ణ, తోకట రాజు, అనిల్‌కుమార్, లింగారెడ్డి, నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఈగ బాబు తదితరులు పాల్గొన్నారు.